# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, మార్చి 5, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- III నంబరు -- 2

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 15

## MONDAY, THE 5th MARCH, 2012

**13 L.A. IX SESSION, VOL— III No. - 2**

**15 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్ కుమార్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామ నరసింహం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(9వ సమావేశం : పద్నాల్గవ రోజు)

సోమవారం, మార్చి 5, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం
2. ప్రకటనలు
    1. సభ్యులను అనర్హులుగా ప్రకటించుట గురించి
    2. శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి, ఎం.ఎల్.ఎ. రాజీనామాను ఆమోదించుట గురించి
3. సభా కార్యక్రమం

    వాయిదా  తీర్మానాలను అనుమతించుట గురించి
4. సభా కార్యక్రమం

    సమ్మెకాలానికి తెలంగాణా ఉద్యోగులకు జీతాలు చెల్లించు నిమిత్తం వాయిదా తీర్మానం అనుమతించుట గురించి
5. సభా కార్యక్రమం

    సమ్మెకాలానికి తెలంగాణా ఉద్యోగులకు జీతాలు చెల్లించు నిమిత్తం వాయిదా తీర్మానం అనుమతించుట గురించి (కొనసాగింపు)
6. 2012-2012 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)

    గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు
7. కోత తీర్మానాలు (అనుబంధం-1)


------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## సోమవారం, మార్చి 5వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

("ఉద్యోగులతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం అమలుచేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను బిజెపి సభ్యులు చేబూని అధ్యక్ష స్థానాన్ని కోరసాగారు)

MR.SPEAKER: I have an announcement to make.

## ప్రకటనలు

### 1. సభ్యులను అనర్హులుగా ప్రకటించుట గురించి

I am to announce to the House that the following Members have been disqualified under para 2(i)(a) and 2(i)(b) of the X Schedule of the Constitution of India and they have ceased to be the Members of this august House with effect from 2nd March, 2012. The Members are

1. Sri A.Amarnath Reddy Garu
2. Sri G.Srikanth Reddy Garu
3. Smt.Konda Surekha Garu
4. Sri Balineni Srinivas Reddy Garu
5. Sri Dharmana Krishna Das Garu
6. Sri Golla Babu Rao Garu
7. Sri B.Gurunatha Reddy Garu
8. Sri K.Chenna Kesava Reddy Garu
9. Sri Kapu Ramachandra Reddy Garu
10. Sri K.Srinivasulu Garu
11. Sri Mekapati Chandra Sekhar Reddy Garu
12. Sri Mudunuri Prasad Raju Garu
13. Smt.M.Sucharitha Garu
14. Sri Pilli Bose Garu
15. Sri Pinnelli Rama Krishna Reddy Garu
16. Sri Tellam Balraju Garu

## 2. శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి, ఎం.ఎల్.ఎ. రాజీనామాను ఆమోదించుట గురించి

I am also to announce to the House that Smt. B.Shoba Nagi Reddy, MLA from Allagadda has resigned to her seat and the same has been accepted on 2nd March, 2012. This is for the information of the House.

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

Let me take up the Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri Motkupalli Narsimhulu Garu regarding reimbursement of fees to the college students is disallowed.

(INTERRUPTIONS FROM SRI E.LAXMINARAYANA, BJP)

Laxminarayana Garu, I have been repeatedly reminding you about the Rules and Procedures of this House. An Adjournment Motion that has been already given notice of by a Member should not come up again during the same Session. Accordingly, your notice has not been considered. Now, let us go on with the question hour.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః (మైక్ లేకుండా) అధ్యక్షా, ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ సీనియర్ అధికారులు ఉద్యోగ సంఘాలతో జరిగిన ఒప్పందంపై సంతకాలు పెట్టారు.

MR.SPEAKER: Come in a different form. I will give you an opportunity.

శ్రీ జి.కిషన్ రెడ్డిః (మైక్ లేకుండా) అధ్యక్షా, ఎవరు అమలు చేయాలి? ఇప్పటికి పది సార్లు వాయిదా తీర్మానం ఇచ్చాం. కానీ ప్రభుత్వం ఇంతవరకు చర్యలేమీ తీసుకోలేదు. ఐఏఎస్ అధికారులు ఉద్యోగ సంఘాల నాయకులు సంతకాలు చేశారు.

MR.SPEAKER: Please come in a different form. I will give you an opportunity.

శ్రీ జి.కిషన్ రెడ్డిః(మైక్ లేకుండా) అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడాం. వాయిదా తీర్మానాలు ఇప్పటికి పది సార్లు ఇచ్చాం. బడ్జెట్ ప్రసంగంలో మాట్లాడాం.

మిస్టర్ స్పీకర్: జీరో అవర్‌లో ప్రస్తావించండి. If you want to make a mention, I will give you an opportunity in 'Special Mention'. స్పెషల్ మెన్షన్‌లో అవకాశం ఇస్తాను. Let us leave it at that.

(శ్రీ జి.కిషన్‌రెడ్డిచే అంతరాయం)

MR.SPEAKER: I don't think you should set a trend again by coming into the well of the House.

శ్రీ జి.కిషన్ రెడ్డి:(మైక్ లేకుండా) అధ్యక్షా, మీకు అగ్రిమెంట్ కాపీ కూడా ఇస్తాను.

మిస్టర్ స్పీకర్: మీరు ఇంకో రూపంలో రండి. తప్పకుండా అవకాశం కల్పిస్తాను. స్పెషల్ మెన్షన్‌లో దాని కొరకు అవకాశం కల్పిస్తాను. లేకపోతే పిటీషన్ ఇవ్వండి. మీకు ప్రొసీజర్స్, రూల్స్ బాగా తెలుసు. దయచేసి దానిని పాటించండి.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ ఇ. లక్ష్మినారాయణ వెల్ లోకి వచ్చారు)

శ్రీ జి.కిషన్ రెడ్డి: (మైక్ లేకుండా) రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చేసుకొన్న ఒప్పందంపై సీనియర్ ఐఏఎస్ అధికారులు, మంత్రులు సంతకాలు పెట్టారు. ఇక్కడ కూడా చెప్పకపోతే ఇంకా నేను ఎక్కడ చెప్పాలి?

మిస్టర్ స్పీకర్: మీ ఆవేదన అర్థమైంది. మీకు తప్పకుండా అవకాశం కల్పిస్తాను. మీరు ఇంకో రూపంలో రండి. జీరో అవర్‌లో ప్రస్తావించండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి: (మైక్ లేకుండా) అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడాం. వాయిదా తీర్మానాలు ఇప్పటికి పది సార్లు ఇచ్చాం. బడ్జెట్ ప్రసంగంలో మాట్లాడాం.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి): అధ్యక్షా, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారు కూడా ఈ విషయంలో చెప్పడం జరిగింది. అప్పుడు ఏమి జరిగింది, ఆ వివరాలేమిటని ఇంతకు ముందే చెప్పారు. వాయిదా తీర్మానంలో ఈ విషయాన్ని ప్రస్తావించడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తే ఆశించవచ్చు గానీ ఈ విధంగా సమస్య పరిష్కారం

కాదు. బయట ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకవైపు దీని గురించి ప్రస్తావించి ప్రయోజనం పొందాలనే ఆతృత వారిలో కనిపిస్తుంది. ప్రభుత్వ స్టాండ్ గురించి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. తగిన చర్య తీసుకొనేందుకు న్యాయకోవిదుల సలహాలు తీసుకొని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని ప్రభుత్వం ఆశిస్తున్నది. ఈ అంశం పూర్తిగా ప్రభుత్వ పరిధిలో లేనిది. న్యాయకోవిదుల సలహా మేరకు ప్రభుత్వం నడుచుకుంటుంది. ప్రభుత్వోద్యోగులకు అనుకూలంగా ఆనాడు ఒప్పందం చేసుకున్నాం. ఆ ఒప్పందానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. దీని ద్వారా ఏదో ప్రయోజనం పొందేందుకు సభను స్తంభింపచేయడం కరెక్ట్ కాదు. సభ నడవడానికి సహకరించాలని మీ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ జి.మల్లేశ్ (బెల్లంపల్లి)ః(మైక్ లేకుండా) అధ్యక్షా, ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు.

శ్రీ జి.కిషన్ రెడ్డిః (మైక్ లేకుండా) అధ్యక్షా, 20000 మంది ఉద్యోగులు రైటైరయ్యారు. వారిలో ఒక్కరికి కూడా రిటైర్మెంట్ ప్రయోజనాలు రాలేదు. సమ్మెలో పాల్గొన్నవారికి అక్టోబర్ 2011 నుంచి ప్రమోషన్లు ఆగిపోయాయి. వారు త్రిశంకు స్వర్గంలో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ః డిమాండ్స్‌లో మాట్లాడండి. మూడవ గ్రూప్‌లో డిమాండ్స్‌లో మీరు ప్రస్తావించండి. అప్పుడు మీరు సుదీర్ఘంగా మాట్లాడవచ్చు.

(అంతరాయం)

I have recognised that. మీరు వాయిదా తీర్మానాలు ఇచ్చిన సందర్భాల్లో నేను అనేక సార్లు చెప్పాను.

శ్రీ జి.కిషన్ రెడ్డిః (మైక్ లేకుండా) ఈ రోజు వాయిదా తీర్మానం కూడా అనుమతించకపోతే ఎలా సార్?

శ్రీ జి.మల్లేశ్ః (మైక్ లేకుండా) మంత్రి గారిని ఈ విషయం మీద స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ః ప్రభుత్వం తరఫు నుంచి వారి స్టాండ్‌ను స్పష్టంగా వివరించారు. కొన్ని న్యాయపరమైన సలహాలు తీసుకోవాల్సిన అవసరముందని చెప్పారు. కొంచెం సమయం ఇవ్వండి.

శ్రీ జి.కిషన్ రెడ్డిః (మైక్ లేకుండా) అధ్యక్షా, రిటైరైన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావడం లేదు. వారి పిల్లల పెళ్లిళ్లు ఆగిపోయాయి. వారు చేసిన పాపం ఏమిటి? వారు సమ్మెలో పాల్గొనడమేనా? సమ్మె విరమణ సందర్భంగా చేసుకొన్న ఒప్పందాన్ని వెంటనే అమలుచేయాలి.

ఉ. 9.10

మిస్టర్ స్పీకర్: మీరు third group లో డిమాండ్స్‌పైన మాట్లాడండి. మనకు General Administration Department పై third group లో చర్చ ఎలాగు ఉంది. అప్పుడు అవకాశం ఇస్తాను. కాబట్టి మీరు ఆ సందర్భంలో ప్రస్తావించండి.

(బి.జె.పి. సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి తన స్థానంలో నిల్చొని ఉన్నారు. సభ్యులు, శ్రీ ఇ.లక్ష్మీనారాయణ స్పీకర్ పోడియం ముందు నిల్చొని, "ఉద్యోగస్థులతో చేసుకున్న ఒప్పందం అమలుచేయాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డును పట్టుకొని నినాదాలు చేస్తూ, సభా కార్యక్రమానికి అంతరాయం కల్గించసాగారు).

సుదీర్ఘంగా మీరు ఉద్యోగస్థుల విషయాన్ని ప్రస్తావించవచ్చు. Government have recognized that. మీరు ఇంతకు ముందు కూడా అనేక పర్యాయాలు అడ్జార్న్‌మెంట్ మోషన్ ద్వారా ఇదే అంశం గురించి ప్రస్తావించారు. నేను కూడా మీకు అనేకసార్లు చెప్పడం జరిగింది.

(అంతరాయం)

ప్రభుత్వం తరపునుంచి వాళ్ల స్టాండ్ మంత్రి గారు స్పష్టంగా మీకు ఇందాక వివరించారు. కొన్ని న్యాయపరమైన సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉందనే విషయాన్ని కూడా వారు మీ దృష్టికి తీసుకువచ్చారు. కొంచెం మీరు సమయం ఇవ్వండి. Please try to co-operate. Let us move on to the question hour.

(అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి: ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడం లేదు సార్. మేం ఎన్ని సార్లు ఉద్యోగస్థుల విషయాలను ప్రస్తావించినప్పటికీ మీరు మేమిచ్చిన అడ్జార్న్‌మెంట్ మోషన్స్‌ను తిరస్కరిస్తున్నారు. కాబట్టి, ఈ రోజైనా చర్చకు అనుమతించండి. ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాచారాన్ని ఇప్పించండి. ఉద్యోగస్థుల పిల్లలకు పెళ్లిళ్లు కూడా అయ్యాయి. కానీ, సమస్యలు పరిష్కారం కాలేదు. ప్రభుత్వం అగ్రిమెంట్ చేసింది సార్. కానీ ఆ అగ్రిమెంట్ అమలుకావడం లేదు.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ: సార్, మీరు ఇలాగ త్రిశంకు స్వర్గంలో పెట్టకండి. దయచేసి సమస్యల పరిష్కారానికి కృషిచేయండి. ఒప్పందాలను అమలు చేయించండి.

మిస్టర్ స్పీకర్: ఒప్పందం అని మీరే అంటున్నారు. కాగితం కూడా మీ దగ్గరే ఉంది కదా! మాట్లాడతారు. అంశాన్ని అంతటితో వదిలేయండి. సమయం వచ్చినప్పుడు ప్రభుత్వం కూడా పాజిటివ్‌గానే స్పందిస్తుంది. Let us leave it at that. దయచేసి మీరు సహకరించండి. క్వశ్చన్ అవర్‌లోకి వెళ్ళిపోదాం.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ: సార్, మీరు ఇలాగ త్రిశంకు స్వర్గంలో పెట్టకండి. దయచేసి సమస్యల పరిష్కారానికి కృషిచేయండి. ఒప్పందాలను అమలు చేయించండి. ప్రభుత్వాన్ని స్పష్టం చేయమనండి.

MR.SPAEKER: Laxminarayana Garu, you must co-operate. Please go back to your seat. Let us go on with the Question Hour. The Government has already made an appeal to you.

శ్రీ ఇ.లక్ష్మీనారాయణ: ఒప్పందం చేసుకుని ఆరు నెలల కాలం గడచింది సార్. ఇంత వరకు ప్రభుత్వంలో చలనం లేదు.

MR.SPEAKER: Yes. Minister Garu,

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, మీ ద్వారా నేను, కిషన్ రెడ్డి గారికి మనవి చేస్తున్నాను. ఏమిటంటే, మీరు ప్రస్తావిస్తున్నటువంటి అంశానికి ఇది సందర్భం కాదు. ప్రభుత్వం అగ్రిమెంట్ చేసిందనే మాటను మీరే చెబుతున్నారు. అగ్రిమెంట్ చేసిందంటే, దాని అర్థం ఏమిటంటే, ప్రభుత్వం పాజిటివ్‌గా ఈ ఉద్యోగుల పట్ల ఆలోచన చేస్తుందనే కదా! అది అమలు చేయడానికి కొంత సమయం కావాలి కదా! దానికి కొన్ని లీగల్ అడ్డంకులుంటాయి, వాటిని తొలగించడానికే అవసరమైన సలహాలను న్యాయకోవిదులతో తీసుకుంటున్నామని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కొన్ని సందర్భాల్లో మీరే వారికి తప్పుడు సలహాలు ఇవ్వడం, మీరే ఈ ప్రయత్నం చేస్తున్నట్టుగా కనబడుతోంది. మళ్లీ వాళ్లు ఇరుక్కుపోయిన తరువాత, మీరే వాళ్లను రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నట్టుగా వాళ్ల దృష్టిలో పడడమనేది కరెక్టు కాదని నాకు అనిపిస్తోంది, అందుకే నేను మనవి చేస్తున్నాను. ఎప్పుడు కూడా మనం వాళ్లను ప్రాపర్‌గా గైడ్ చేయాలి. రాష్ట్రంలో ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు, ఉద్యోగస్థులకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వం పాజిటివ్‌గా ఉంటుందనే విషయం ఉద్యోగస్థులందరికీ తెలుసు. మీరు రికార్డ్సు చూస్తే కూడా ఆ విషయం తెలుస్తుంది. ఉద్యోగస్థుల

విషయాన్ని సానుభూతితో ఆలోచిస్తూ, ఈ ప్రభుత్వంలో వారు కూడా భాగస్వామ్యులేననేటటువంటి భావనతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కూడా చిత్తశుద్ధితో ఉంటుంది. అలాగాకుండా, తప్పుడు సలహా వాళ్లకు ఇవ్వడం, ఆ సలహా వల్ల ఉద్యోగస్థులు ఇరుక్కుపోతే, వాళ్లను రక్షిస్తున్నట్టుగా మీరు యాక్షన్ చేయడం, ఇది కేవలం రాజకీయ ప్రయోజనం తప్ప, వ్యక్తులకు ప్రయోజనం చేసి, ఉద్యోస్థుల క్యాటగిరీకి ప్రయోజనం చేసే సలహా అది కాదని నా అభిప్రాయం. మీరే చెబుతున్నారు, ప్రభుత్వ ఒప్పందముందని, ఒప్పందముందని అంటే, దాని అర్థం ఏమిటి? ఈ ప్రభుత్వం వారి పట్ల సానుభూతిగా ఆలోచన చేసి, ముఖ్యమంత్రి గారు ఆ విషయమ్మై క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, ఉద్యోగస్థుల కోరికలను పరిష్కరించమని ఒక ఒప్పందం చేసింది. దాని అర్థం ప్రభుత్వం ఉద్యోగస్థుల విషయంలో సానుభూతితో ఉన్నట్లే కదా! అందుచేత అవి పరిష్కరించడానికి కొంత సమయం పట్టొచ్చు. కానీ, ప్రభుత్వం వారి పట్ల సానుభూతితో ఉంది. పరిష్కారరించాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉంది. దయచేసి, వారు దీన్ని రాజకీయం చేయొద్దని నేను మనవి చేస్తున్నాను. ఈ సభాకాలాన్ని ఈ అంశానికి వినియోగించే ప్రయత్నం చేయొద్దని కూడా నేను వారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(బి.జె.పి. సభ్యులచేత సభకు అంతరాయం)

MR.SPEAKER: No. The Government has recognized the issue.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ప్రభుత్వం ఉద్యోగస్థుల ఒప్పందాన్ని అమలుచేయడానికి సానుకూలంగా ఉందని మంత్రి గారు చెబుతున్నారు. కాబట్టి సత్వరమే ఒప్పందాన్ని అమలుచేసి ఆ ప్రయోజనాన్ని ప్రభుత్వమే పొందమని చెప్పండి.

MR.SPEAKER: Yes. You must co-operate. Please try to co-operate. Let us go on with the Question Hour. ఈ వారంలో మనకు చాలా తక్కువ పనిదినాలు ఉన్నాయి. దయచేసి మనం ఆ కాలాన్ని వినియోగించుకుందాం.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సమస్యలు పరిష్కారం కాలేదు. ఉద్యోగస్థులు చాలా మంది పదవీ విరమణ చేశారు. చేసుకున్న ఒప్పందం అమలు కాలేదు.

MR.SPEAKER: No, I understand. నేను అంగీకరిస్తున్నాను. కిషన్ రెడ్డి గారు చెప్పినట్టుగా, ఖచ్చితంగా ప్రభుత్వం కూడా సానుభూతితో వ్యవహారిస్తుందనే విషయాన్ని మీకు మంత్రి గారు చెప్పారు. ఒప్పందం జరిగింది కాబట్టి దాన్ని సరైన సమయంలో అమలుచేయడానికి ప్రభుత్వం

ప్రయత్నం చేస్తోంది. The Government has given you an assurance. Let us leave it at that.

(భారతీయ కమ్యూనిష్ట్ పార్టీ సభ్యులు, శ్రీ జి. మల్లేష్ తన స్థానంలో నిల్చొన్నాడు.)

శ్రీ జి.కిషన్ రెడ్డి: శాసనసభ సమావేశాలు కూడా అయిపోతున్నాయి. చాలా సార్లు మేం ఉద్యోగులకు సంబంధించిన అంశాన్ని ప్రస్తావించడానికి అడ్జర్న్‌మెంట్ మోషన్ ప్రతి రోజు మీకు ఇవ్వడం జరుగుతోంది. కానీ, మీరు తిరస్కరిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మనకు సమావేశాలు ఈ నెల 29వ తేదీ వరకు ఉన్నాయి. అనేక సందర్భాల్లో మీరు చర్చల్లో పాల్గొనండి. మీకు ఆ అవకాశం ఉంది. Yes. I have explained to you. కావాలంటే, మీ సభ్యుడు, లక్ష్మీనారాయణ గారిని అడగండి మీరు?

(అంతరాయం)

Please go back to your seats. Let us go on with the business of the House. Question Hour is very important. దయచేసి సహకరించండి. Please cooperate.

(అంతరాయం)

Please cooperate.

(బి.జె.పి. సభ్యులచే సభకు అంతరాయం)

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 9.15 a.m.)

ఉ.10.30

( సభ తిరిగి ఉ.10.32 ని.లకు సమావేశమైనది)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

## సభా కార్యక్రమం

## సమ్మెకాలానికి తెలంగాణా ఉద్యోగులకు జీతాలు చెల్లించు నిమిత్తం వాయిదా తీర్మానం అనుమతించుట గురించి

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, అధ్యక్షా, ఒక్క నిమిషం.....

మిస్టర్ స్పీకర్ః దయచేసే కూర్చోండి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి)ః ఈ ఆజిటేషన్స్‌కి సంబంధించి మూడు, నాలుగు సార్లు ఉద్యోగస్తులు వివిధ రకాలుగా ఒకసారి మూడు రోజులు రాష్ట్రం అంతా, మరొకసారి తెలంగాణాకి సంబంధించి కొన్ని రోజులు చేసిన తరువాత వారు ఎవరేకానీ కొత్త కొత్త పేర్లతో బంద్, పెన్ డౌన్, చాక్ డౌన్ ఇటువంటి పేర్లతో వచ్చిన తరువాత అధికారులు ఏ విధంగా స్పందించాలని తెలియక ఉన్నారు. చాలా సార్లు సంతకం పెట్టకుండా పని చేసిన రోజులు ఉన్నాయి. సంతకం పెట్టి పని చేసిన రోజులు ఉన్నాయి. వీటన్నింటిని ఒక ఉత్తర్వు రూపంలో తీసుకువచ్చి ఒక పద్ధతి ప్రకారంగా జీతం వచ్చే విధంగా, జవాబుదారీ తనం వచ్చే విధంగా ఉత్తర్వు నెంః 177ని తీసుకురావడం జరిగింది. ముఖ్యమైన అంశం దీనిలో ఎవరయితే హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఉంటారో వారు, ఉద్యోగుల పేర్లకు మార్క్ చేసి ఉద్యోగస్తులు హాజరయ్యారో, హాజరు కాలేదో చూసి జీతం ఇవ్వడానికి ఈ ఉత్తర్వు తేవడం జరిగింది. ఆజిటేషన్ జరిగినప్పుడు వారంతట వారే సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని కోరాము. సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే, జీతం ఇస్తామని చెప్పాము. వారు అటువంటి డిక్లరేషన్ ఇవ్వలేదు. పక్కన పలానా వ్యక్తి పని చేశారని పక్క వారు అయినా డిక్లరేషన్ ఇవ్వండని అంటే ఎవరూ ఇవ్వలేదు. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారంగా చేయాలని ఉత్తర్వు నెంః177ని ఇవ్వడం జరిగింది. ఈ ఉత్తర్వును మా క్యాబినెట్ కొలీగ్స్ కొందరు, బయట నుండి ఇతరులు, ప్రతిపక్ష పార్టీల వారు కొందరు ఏదో ఉద్యమాన్ని అణచివేయడానికి తీసుకువస్తున్నారని చెబితే దానిని సస్పెషన్‌లో ప్రభుత్వం పెట్టడం జరిగింది.

దీనిని ఛాలెంజ్ చేస్తూ వేరే వారు కోర్టుకి వెళ్లారు. అప్పుడు 1617 ఉత్తర్వు ద్వారా ఉత్తర్వు నెంః177ని ప్రభుత్వం సస్పెండ్ చేసిన తరువాత, మొన్న జరిగిన సకల జనుల సమ్మెకి సంబంధించి వారు సమ్మెలో

ఉండగా కోర్ట్ ఒక ఆదేశం ఇచ్చింది. ఉత్తర్వు నెం: 177ని మళ్లీ రివోక్ చేస్తూ, అది ఉండే విధంగా అందులో మార్పులు కావాలంటే కోర్ట్ 'లీవ్' తీసుకోవాలని, అట్లా కాకుండా మార్పులు చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మొన్న జరిగిన ఆజిటేషన్ సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాల అనంతరం, ఉద్యోగస్తుల యూనియన్ లీడర్లతో మాట్లాడిన తరువాత, ప్రభుత్వం, ఈ యూనియన్ ఒక అగ్రిమెంట్‌కి రావడం జరిగింది. దాని ప్రకారంగా కోర్ట్‌లో అనుమతి ఇవ్వాలి, దీనిలో సెటిల్‌మెంట్ కావడానికి ఫైల్ చేయడం జరుగుతుంది. ఈ రోజో, రేపో ఆ మ్యాటర్ కూడా రావడం జరుగుతుంది. కోర్ట్ ' లీవ్ 'తీసుకొన్న తరువాత, ఆ రోజు ఏదయితే చెప్పావో, ఉద్యోగస్తుల యూనియన్ లీడర్స్ అనుమతితో ఇది సెటిల్ అవుతుంది. కాబట్టి కోర్ట్ నుండి 'లీవ్' వచ్చే వరకూ వేచి ఉండవలసిన అవసరం ఉంది.

( సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Based on your request, the Government has come forward. None less than the Chief Minister himself has cleared the unnecessary debate on this. He is very categorical. Let us leave it at that. I will not permit anything further.

ఒక్క నిమిషం వినండి. సభ సజావుగా నడవడం కోసం మీ ప్రయత్నాన్ని సభ గుర్తించి ప్రభుత్వం తరపు నుండి ముఖ్య మంత్రి గారు మాట్లాడారు.

( తెలుగు దేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు )

All the questions listed for today are postponed to a later date. I will get back on the date for the benefit of the Members. Please listen. కిషన్ రెడ్డి గారు, లక్ష్మీనారాయణ గారు లేవ నెత్తిన అంశం మీద ప్రభుత్వం నుండి అష్యూరెన్స్ కావాలంటే ముఖ్యమంత్రి గారు స్వయంగా వచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చారు. You must leave it at that. Let us move on to Zero Hour.

( పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

Anything else you want to represent, please go and represent to the Chief Minister. You should also appreciate the efforts made. The Government has come forward and gave a Statement. Leave it at that. You must co-operate. Let us move on to Zero Hour.

(INTERRUPTIONS CONTINUED)

I have some Condolence Motions. After Condolence Motions, we will go on to Zero Hour. ఒప్పందం మేరకు ప్రభుత్వం తరపు నుండి సభా సమయాన్ని వృధా చేయకుండా ఉండాలనే ముఖ్య మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరంతా సహకరించాలి. వారు క్యాటగారికల్‌గా చెప్పారు. The issue has been raised by you. The Hon'ble Chief Minister has come to the Floor and also assured you once again. Please call the Members back. Let the Business of the House go on. సభ జరగాలంటే, మీరు అందరూ సహకరిస్తేనే జరుగుతుంది లేకుంటే జరగదు.

( అంతరాయం )

ఉ.10.40

శ్రీ ఇ. దయాకరరావు : (మైక్ లేకుండా) తెలంగాణా ఉద్యమాన్ని ప్రక్కదారి పట్టించాలని ప్రయత్నం చేస్తున్నారు. ఉద్యోగులు సంతకాలు పెట్టమంటే పెడతారా?

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు. దయచేసి మీ మీ సీట్స్‌కి వెళ్లి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు (మైక్ లేకుండా) : మీరు అసెంబ్లీకి రాకుండా సంతకాలు పెడతారా? ఉద్యోగులు ఎలా సంతకాలు పెడతారు?

(కొంత మంది 'తెలుగు దేశం' పార్టీ సభ్యులు పోడియం వద్ద నిలబడి ' జి.ఓ. నెం.177ని ఎత్తివేయాలి' అంటూ నినాదాలు చేశారు.)

(అంతరాయం)

MR.SPEAKER : Now the House is adjourned for 15 minutes.

Then at 10.43 A.M. the House was adjourned for 15 minutes.

ఉ.11.10

(The House re-assembled at 11.18 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

## సభా కార్యక్రమం

## సమ్మెకాలానికి తెలంగాణా ఉద్యోగులకు జీతాలు చెల్లించు నిమిత్తం వాయిదా తీర్మానం అనుమతించుట గురించి (కొనసాగింపు)

MR. SPEAKER: We will quickly move into the Second Set of Demands for Grants slated on the Agenda of the day. The Minister for Civil Supplies will move the demands on behalf of the respective Ministers for the various Demands that have to be moved today.

( తెలుగుదేశం సభ్యులు, సర్వశ్రీ ఇ.దయాకర్ రావు, జి.కమలాకర్, సి.హెచ్. విజయ రమణ రావు, ఎల్. రమణ, సుద్దాల దేవయ్య సభాపతి పోడియం వద్దకు చేరుకుని, "ఉద్యోగస్థులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి" అని నినాదాలు చేసారు).

## 2012-2012 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI D. SRIDHAR BABU (ON BEHALF OF THE MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT AND FISHERIES):Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 1343,63,56,000/- under Demand No. XXVIII (28)- Animal Husbandry and Fisheries."

MR. SPEAKER: Demand moved.

( సభాపతి పోడియం వద్ద తెలుగు దేశం సభ్యులచే అంతరాయం)

శ్రీ ఇ.దయాకర్ రావు (పాలకుర్తి): (మైక్ లేకుండా) సార్, ఉద్యోస్థులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి సార్. ముఖ్యమంత్రి గారు సభను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

SRI D. SRIDHAR BABU (Minister for Legislatory Affairs) (ON BEHALF OF THE MINISTER FOR AGRICULTURE,
AGRICULTURE TECHNOLOGY MISSION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 3786,98,39,000/- under Demand No. XXVII (27)- Agriculture."

MR. SPEAKER: Demand moved.

ఉ. 11.20

(Interruptions Continued)

SRI P. VISWARUPU (MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT & FISHERIES AND VETERINARY UNIVERSITY) (ON BEHALF OF THE MINISTER FOR CO-OPERATION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.328,02,60,000/- under Demand No.XXVIII (28) – Co-operation."

SRI PONNALA LAKSHMAIAH: (MINISTER FOR INFORMATION TECHNOLOGY) (ON BEHALF OF THE CHIEF MINSITER): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5940,91,23,000/- under Demand No. XXXV (35) – Energy."

SRI D SRIDHAR BABU (MINISTER FOR CIVIL SUPPLIES, FOOD AND CONSUMER AFFAIRS, LEGAL METROLOGY AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3299,49,77,000/- under Demand No. XXXVIII – Civil Supplies Administration."

## కోత తీర్మానాలు (అనుబంధం-1)

**MR. SPEAKER: The Demands moved. Cut-Motions numbering from 138 to 233 are also deemed to have been moved.**

(అప్పటికే పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యులు సి.ఎమ్. సభకు రావాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్. గౌరవ సభ్యుల కోరిక మేరకు ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి, దానికి సంబంధించి చెప్పడం జరిగింది. సభ జరగడానికి అందరం ప్రయత్నం చేస్తున్నాము. You must co-operate. Kindly go back to your seats. జీరో అవర్ టేకప్ చేద్దామండీ. But I don't allow discussion on an Adjournment Motion. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరపు నుండి స్పష్టంగా చెప్పారు.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యులచే తిరిగి అంతరాయం)

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 AM tomorrow.

**(The House then adjourned at 11-25 AM to meet again at 9-00 AM on Tuesday, the 06th of March 2011)**